ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం । 23 ఏప్రిల్ 2026 । ■ 13 పేజీలు



3

## అంతర్రాష్ట్ర శిశు విక్రయాల ముఠా గుట్టు రట్టు



# ఆర్టీసీ కార్మికుల సమ్మె షురూ..

# ఆగిన ప్రగతి రథాలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ)లో ఇన్నాళ్లుగా అణచిపెట్టుకున్న అసంతృప్తి నేడు ఉప్పెనలా ఎగిసిపడింది. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మె షురూ అయింది. ఫలితంగా, బుధవారం ఉదయం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బుధవారం బస్సులు రోడ్లపైకి రాలేదు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మికులు సమ్మెకు దిగారు. కార్మిక సంఘాలతో సర్కారు జరిపిన చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారు. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు నడవలేదు. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే బస్సులతోపాటు ప్రైవేటు బస్సులు కూడా నిలిచాయి. తెల్లవారుజాము నుంచే బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో ఆదిలాబాద్, ఉట్నూర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, భైంసా డిపోల నుంచి బస్సులు కదల్లేదు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రైవేట్ బస్సులు, ఆటోలు అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెతో డిపోలకే పరిమితం
- పోలీసు పహారా మధ్య రోడ్లపైకి ప్రైవేటు బస్సులు
- తీవ్రమైన ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
- డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాల డిమాండ్
- అధిక చార్జీలు వసూలు చేసిన ప్రైవేటు వాహనదారులు
- ఏసీపీ తీరును నిరసిస్తూ మంచిర్యాలలో ఆందోళన
- నేటి నుంచి తీవ్రరూపం దాల్చనున్న సమ్మె




## ఐటీడీఏ నర్సరీల్లో అవకాడో పంట



3

- ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ ఆదేశం
- 50 ఎకరాల్లో నర్సరీ ఆధునికీకరణకు ప్రణాళిక
- మొక్కల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఉట్నూర్‌లో అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన

## బస్సులో 'ఒక్కరే' ప్రయాణీకుడు



5

- బోసిపోయిన నిర్మల్-భైంసా రూట్
- నిత్యం రద్దీగా ఉండే రూట్‌లో వింత దృశ్యం

## పర్యాటక చరిత్రలో సరికొత్త అధ్యాయం

■ ప్రభాత సమాచారం, ఉట్నూర్

పర్యాటకం అంటే కేవలం నగరవాసులు ప్రకృతి ఒడిలోకి వెళ్లి ప్రశాంతతను వెతుక్కోవడం మాత్రమే కాదు... దశాబ్దాలుగా అడవులకే పరిమితమైన గిరిజన బిడ్డలు కూడా ఆధునిక ప్రపంచాన్ని, నగర నాగరికతను, చారిత్రక వైభవాన్ని కళ్ళారా చూడాలనే ఉదాత్తమైన ఆలోచనతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. అదే 'రివర్స్ టూరిజం'. పర్యాటక రంగంలో కేవలం లాభాపేక్షే కాకుండా, ఆదివాసీల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ స్ఫూర్తితోనే, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతం నుంచి 250 మంది గిరిజన బిడ్డలు హైదరాబాద్ మహానగరం వైపు తమ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఈ 'రివర్స్ టూరిజం' ఒక బలమైన పునాది వేయబోతోంది.

- 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం!
- ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నుంచి హైదరాబాద్ బాట పట్టిన 250 మంది ఆదివాసీలు..
- బస్సులో వారితో కలిసి ప్రయాణించి అభయమిచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- నగర నాగరికతను, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడనున్న అడవి బిడ్డలు..




12

## విద్యార్థుల కలలకు..

# అంతరిక్ష వేదిక

13

- ఆదిలాబాద్‌లో అత్యాధునిక ఖగోళ ప్రయోగశాలలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా..
- కొత్త ఆవిష్కరణలతో ముందుకు వస్తే ప్రభుత్వ మద్దతు
- విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంచే దిశగా ప్రత్యేక చొరవ..



విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ మండలంలోని బంగారిగూడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ నిధులతో, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, నవార్స్ ఎడ్యుటెక్ సహకారంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక 'ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం.. జనగణనపై ప్రత్యేక దృష్టి







**చెన్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

జనగణన -2027 కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ వివరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి నిర్వహించనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం వేళలో ప్రక్రియ

- చెన్నూర్‌లో పలు నిర్మాణ పనులను పరిశీలించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ పదీక్
- క్షేత్రస్థాయిలో సమస్యలు లేకుండా గణన చేపట్టాలి
- ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచన

నిర్వహించేలా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. తమ జాబితాలోని ఇండ్ల గణన కొరకు ముందుగా ఆయా ఇండ్ల యజమానులకు సమాచారం అందించినట్లయితే సమయానికి అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఇండ్ల గణన కొరకు నియమించబడిన అధికారులు ఎన్నికల విధులు నిర్వహించారని, అనుభవంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందిస్తున్న శిక్షణలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియ నిర్వహించే సమయంలో తలెత్తే సందేహాల నివృత్తి కొరకు గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు హాజరు కాని వారు తరువాత ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమానికి హాజరై ఇండ్ల గణన ప్రక్రియపై అవగాహన పొందాలని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎన్నికల నిర్వహణ జనగణన పై ఆధారపడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మండలంలోని కిష్టంపేటలో గల డిగ్రీ కళాశాల లో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల, వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎం పి ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు సురేందర్, గోపికృష్ణ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు జారీ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌కు పూల మొక్కను అందించి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం



విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆయన ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..
- క్రిమినల్ నేపథ్యం ఉన్నవారికి కార్డుల నిరాకరణ
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా
- కలెక్టర్‌ను కలిసిన అక్రిడిటేషన్ జిల్లా కమిటీ సభ్యులు

తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు నూకల దేవేందర్, బిర్కుర్వార్ వెంకటేష్, మహమ్మద్ హమీదుల్లా అన్వర్, పి.గజానన్, మెడపట్ల సురేష్, తోట్ల చిన్న అంజయ్య, బి.కిరణ్ కుమార్ జి.వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అదనపు ఎస్పీగా
# పదోన్నతి పొందిన మౌనిక

**భుజస్కందాలపై చిహ్నాలను అలంకరించి అభినందించిన ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**

ఆదిలాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో అడ్మిన్ ఏఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పి. మౌనిక ఐపీఎస్‌కు అదనపు ఎస్పీగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఆమెకు పదోన్నతి పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మౌనిక భుజస్కందాలపై అదనపు ఎస్పీ హోదాను సూచించే సింహ తలాటం చిహ్నాలను (స్టార్స్) అలంకరించి అభినందించారు. పదోన్నతి పొందిన మౌనిక ఇకపై కూడా అదే స్థానంలో పోలీసు ముఖ్య కార్యాలయ అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు కొనసాగిస్తారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, సీసీ కొండరాజు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- కేటాయించిన రైస్ మిల్లులకే ధాన్యం తరలించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, పప్పు ధాన్యాలు, కూరగాయలు పండించేలా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, పరిధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులకు తరలింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన వివరాల నమోదుతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి పాల్గొన్నారు.

# శబరిమాత వార్షికోత్సవం

**బోథ్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**

మండలంలోని దన్నూర్ గ్రామంలో శబరిమాత ఆలయ 28వ వార్షికోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శివానంద భారతి స్వామి ఆధ్వర్యంలో శబరిమాత పల్లకి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భక్తుల భజనల మధ్య గ్రామంలోని వీధుల గుండా సాగిన ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఆలయంలో ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు.




# నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరిక
- అధికారులకు, డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు
- రైతును మోసం చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు
- ప్రతి విక్రయానికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలి..

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్ బృందాలు, విత్తన కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. రైతును మోసం చేసే ఏ ఒక్క డీలర్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, అనుమతి లేని విత్తనాలను విక్రయించినా, గడువు ముగిసిన ఎరువులను నిల్వ ఉంచినా లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. జిల్లాలోని విత్తన, ఎరువుల డీలర్లు ప్రతి విక్రయానికి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే గ్రామాల్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల లభ్యతపై వ్యవసాయ అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, సరిహద్దు ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలో రైతులకు అవగాహన కల్పించేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విత్తన, ఎరువుల కంపెనీల ప్రతినిధులతో



మాట్లాడిన కలెక్టర్, డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధరల నియంత్రణను పాటించాలని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పిప్రిలో 'నిఘా' నేత్రం

**గ్రామ భద్రతకు పక్కా ప్రణాళిక**
**ప్రధాన కూడళ్లు, రహదారుల్లో సీసీ కెమెరాలు**
**సర్పంచ్ చొరవకు గ్రామస్తుల ప్రశంసలు**
**ప్రతి గ్రామంలోనూ నిఘా వ్యవస్థ అవసరమన్న ఎస్ఐ రమేష్**

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** పిప్పిరి గ్రామంలో శాంతి భద్రతలను పటిష్టం చేసే దిశగా గ్రామ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని ప్రధాన రహదారులు, రద్దీగా ఉండే కీలక కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, గ్రామ భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టింది. సర్పంచ్ ప్రత్యేక చొరవతో ఈ నిఘా వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గ్రామంలోకి వచ్చే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ఏదైనా ఘటన జరిగినప్పుడు వాస్తవాలను నిర్ధారించడం వంటి వాటికి ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ ముందుచూపు నిర్ణయాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, నేటి కాలంలో ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని, దీనివల్ల నేర నియంత్రణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

# లక్ష్మీపూర్ తండాలో నీటి కష్టాలకు చెక్

**జన్నారం, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**



లోతొర్రే గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ తండాలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు స్థానిక సర్పంచ్ బోడ శంకర్ ప్రత్యేక చొరవ చూపారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా క్రమబద్ధంగా లేకపోవడంతో, తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ గుర్తించారు. స్పందించిన ఆయన, వెంటనే పాత బోరింగ్‌ను రిఫ్రెష్ (బాగు) చేయించడంతో పాటు, అవసరమైన చోట కొత్త బోరింగ్‌ను వేయించారు. తద్వారా ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నానేశ్వర్, వార్డు సభ్యుడు నీల మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర శిశు విక్రయాల ముఠా గుట్టు రట్టు



- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..
- గుజరాత్ బాలుడి కిడ్నాప్ కేసుతో బయటపడిన దందా
- ఐవీఎఫ్ దాతల ముసుగులో శిశువులను అపహరించి విక్రయిస్తున్న నాగరాజు
- ఒక్కో శిశువుకు రూ. 5 లక్షల వసూలు..
- విచారణలో దిగ్భ్రాంతికర నిజాలు..

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** ఐవీఎఫ్ సెంటర్లకు ఎగ్ డోనర్లను సరఫరా చేసే నెపంతో, అడ్డదారిలో లక్షలు గడించేందుకు శిశు విక్రయ దందాకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రట్టు అయ్యింది. కుమ్రం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రాంతానికి చెందిన నాగరాజు అలియాస్ మురుగన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

**గుజరాత్ కిడ్నాప్ కేసుతో మొదలైన చిక్కుముడి...**

ఈ నెల 6వ తేదీన గుజరాత్‌లో 'దేవ్' అనే బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గుజరాత్ పోలీసులు దర్యాప్తు చేయగా, ఈ కిడ్నాప్ వెనుక తెలంగాణకు చెందిన ముఠా హస్తం ఉందని తేలింది. ఈ సమాచారం ఆధారంగా కూపీ లాగిన పోలీసులు, కాగజ్‌నగర్‌కు చెందిన నాగరాజు అలియాస్ మురుగన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు గతంలో ఐవీఎఫ్ సెంటర్లకు ఎగ్ డోనర్లను సరఫరా చేసేవాడని, ఆ పరిచయాలతో శిశు విక్రయాల దందాకు తెరలేపాడని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. సంతానం లేని దంపతులను లక్ష్యంగా చేసుకుని, ఒక్కో శిశువును రూ. 5 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అంతర్రాష్ట్ర స్థాయిలో కొనసాగుతున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడి వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు, ఎన్ని శిశువులను విక్రయించారు అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.



# ఉద్యాన నర్సరీలో అవకాడో మొక్కలను అభివృద్ధి చేయాలి

**ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

ఉద్యాన నర్సరీలలో అవకాడో మొక్కలను అభివృద్ధి చేయాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీని సందర్శించి వివిధ మొక్కల వివరాలు, సంరక్షణ చర్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉద్యాన నర్సరీలలో అవకాడో పంటపై రైతులకు అవగాహన కల్పించి, పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, 50 ఎకరాల ఉద్యాన నర్సరీని సుందరంగా ఉద్యానవనంలో తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణలో భాగంగా నీటి వనరుల వివరాలను ఉద్యాన అధికారి సందీప్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

# అంబులెన్స్‌లోనే 'ప్రసూతి'

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలో పరిస్థితి విషమించినా, 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ గర్భిణికి సుఖప్రసవం చేసి ప్రాణాపాయం తప్పించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఏసాపూర్ గ్రామానికి చెందిన మడావి పూజ (23) కు బుధవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే స్పందించి గర్భిణిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే నొప్పులు తీవ్రమయ్యాయి. వైద్య పరీక్షల్లో శిశువు మెడ చుట్టూ బొడ్డు తాడు చుట్టుకుపోయి ఉండటంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది. ప్రాణాపాయాన్ని గమనించిన ఈఎంటీ సురేష్, పైలెట్ రాజారామ్ వెంటనే అప్రమత్తమయ్యారు. అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రసవం చేసేందుకు నిర్ణయించుకున్న సిబ్బంది, ఈఆర్సీ డాక్టర్ శ్రావణ్ ఫోన్ ద్వారా సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించి, ఉదయం 12:18 గంటలకు పండంటి ఆడ శిశువు జన్మించింది. తల్లి, బిడ్డను తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

# మంచిర్యాల ఆర్టీసీ డిపో వద్ద ఉద్రిక్తత



- పోలీసు అధికారి అత్యుత్సాహంపై డ్రైవర్ల నిరసన
- డ్రైవర్లపై పోలీసు అధికారి దాడి చేశారని ఆరోపణ
- రక్షణ కల్పించాల్సింది పోయి.. బాధ్యత మరచి ప్రవర్తించారంటూ ఆగ్రహం
- ప్రధాన రహదారిపై బైఠాయించి బాధితుల నిరసన

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** మంచిర్యాల ఆర్టీసీ డిపో వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రైవేట్ డ్రైవర్ల ద్వారా బస్సులను నడిపిస్తోంది. ఈ క్రమంలో విధుల నిర్వహణలో భాగంగా అక్కడ ఉన్న పోలీసు అధికారి ఒకరు అత్యుత్సాహం ప్రదర్శించడంతో ఆర్టీసీ డిపో వద్ద తీవ్ర గందరగోళం ఏర్పడింది. తమకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారి, తమపైనే దౌర్జన్యానికి దిగారని ప్రైవేట్ డ్రైవర్లు తీవ్ర ఆరోపణలు చేశారు. విధుల నిర్వహణలో ఉన్న తనపై సదరు పోలీసు అధికారి విచక్షణారహితంగా దాడి చేశారని, ఛాతీపై గుద్ది, అసభ్య పదజాలంతో దూషించారని బాధితుడైన డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుల నుండి ఎదురయ్యే ఆటంకాలను వివరించి, తమకు రక్షణ కల్పించాలని అడగడం తప్పా అని వారు పోలీసు అధికారిని నిలదీశారు. పోలీసు అధికారి ప్రవర్తనకు నిరసనగా ప్రైవేట్ డ్రైవర్లు ఆర్టీసీ డిపో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సమ్మె సమయంలో తాము బస్సులు నడిపేటప్పుడు భద్రత బాధ్యత ఎవరిదని, రక్షించాల్సిన వారే బాధ్యత మరచి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ఘటనతో డిపో వద్ద కాసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న అధికారి ఇలా ప్రవర్తించడంపై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.




మహిళా పొదుపు సంఘాల సభ్యులను

## సంపన్నులుగా తీర్చిదిద్దాలి

**డీపీఎం సాయిప్రసాద్**

**మహిళల ఆర్థికాభివృద్ధిలో ఐకేపీ సిబ్బంది పాత్ర కీలకం**

**చిన్నతరహా వ్యాపారాల వైపు మహిళలను ప్రోత్సహించాలని సూచన**

**మహిళా సమాఖ్యకు బస్సు సౌకర్యం మంజూరు**

**బోథ్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** గ్రామీణ ప్రాంతాల్లోని పొదుపు సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని సంపన్నులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీపీఎం సాయిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం (ఐకేపీ) కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమాఖ్య అధ్యక్షుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం ఐకేపీ సిబ్బంది, సీసీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించేలా వారిని ప్రోత్సహించాలని, తద్వారా వారు సొంతకాళ్లపై నిలబడేలా చూడాలని కోరారు. ప్రభుత్వం మహిళా సమాఖ్యల కోసం మండలానికి ఒక బస్సును మంజూరు చేస్తోందని, ఇప్పటికే బోథ్ మహిళా సమాఖ్యకు ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గణేష్, సీసీలు బి. గంగాధర్, ఎం. గంగాధర్, భాస్కర్, పోసాని సుభద్ర, బ్యాంక్ మిత్ర విజయలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వసంత, కార్యదర్శి శోభ, ట్రెజరర్ సమంతాబాయి మరియు వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు స్మార్ట్‌ఫోన్లు

**సోనాలా మండలంలో ఘనంగా ఫోన్ల పంపిణీ**

**అంగన్వాడీ సేవల నిర్వహణలో ఇకపై సాంకేతికత**

**సర్పంచ్ బిందుజ చేతుల మీదుగా పంపిణీ**

**సోనాలా, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** ప్రభుత్వ అంగన్వాడీ సేవల నిర్వహణను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అందులో భాగంగా సోనాలా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ బిందుజ ముఖ్య అతిథిగా హాజరై, టీచర్లకు ఈ మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మౌనిక మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు అందే పౌష్టికాహారం, ఇతర సామాగ్రి వివరాలను నమోదు చేయడంలో ఈ ఫోన్లు టీచర్లకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన సేవలందించేందుకు సాంకేతికత దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకట రమణ, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ అధికారుల తీరుపై బాధితుల ఆగ్రహం

- **నోటీసులు ఇవ్వకుండా గృహాలను ఎలా తొలగిస్తారు**
- **రహదారి విస్తరణ పనులను అడ్డుకున్న వ్యాపారులు**



**చెన్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** మున్సిపల్ అధికారుల తీరుపై పట్టణ వ్యాపా రులు, బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీచేయ కుండా ఇంటి నిర్మాణాలను, షెడ్లను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. బాధితులు రహదారి విస్తరణ పనులను అడ్డుకోవడంతో పాతబస్టాండ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు చేరుకుని గుమిగూ డిన వారిని చెదరగొట్టారు. బుధవారం మున్సి పల్ అధికారులు పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ చౌక్ నుంచి కోటపల్లి బస్టాప్ వరకు రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ సిబ్బంది ఎక్స్కావేటర్ సహాయంతో ముందస్తుగా రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీలను కూలగొట్టారు. ఈ క్రమంలో పాత బస్టాండ్ ప్రాంతంలోని ఓ ఫ్రూట్ షాపు వద్ద డ్రైనేజీతో పాటు షాపు గద్దెలను కూల్చివేయడంతో వారు మున్సిపల్ అధికారులను నిలదీస్తూ పనులను అడ్డుకున్నారు. దీంతో వ్యాపారులు, బాధితులు గుమిగూడ డంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎలా కూల్చివేత పనులు చేపడతారని, నోటీసులు జారీ చేయకుండా ఎలా కూల్చివేస్తారని అధికా రులను నిలదీశారు. ముందుగా నోటీసులు ఇచ్చి రహదారి సెంటర్ నుంచి ఎన్ని ఫీట్లు చేపడతారో మార్కింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడే కూల్చివేతలు చేపట్టా లన్నారు. పట్టణ అభివృద్ధికి తాము కూడా సహకరిస్తాం కానీ ఇష్టం ఉన్నట్లు చేస్తే ఊరుకోమని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. విషయం తెలుసుకున్న సీఐ బన్సీలాల్ చేరుకుని గుమిగూడిన ప్రజల ను చెదరగొట్టారు. అనంతరం మున్సిపల్ అధికారులు డ్రైనేజీ కూల్చివేతలను చేపట్టా రు. ఈ విషయంపై మున్సి పల్ కమిషనర్ మురళీకృష్ణను సంప్రదించగా మున్సిపా లిటీ నిబంధనల ప్రకారమే రహదారి విస్తరణ చేపడు తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

# వెయ్యి రూపాయల ప్రీమియంతో రూ. 20 లక్షల ఆర్థిక భరోసా

**మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేసిన దక్కన్ గ్రామీణ బ్యాంక్ అధికారులు**



**సోనాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఇన్సూరెన్స్ ఎంత కీలక పాత్ర పోషిస్తుందో చెప్పడానికి సోనాల గ్రామంలో జరిగిన ఈ ఘటన ఒక నిదర్శనం. సోనాల మండలంలోని కోటకె గ్రామానికి చెందిన సురేందర్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబానికి పెద్ద ఆసరాగా నిలిచింది. మృతుడు సురేందర్ దక్కన్ గ్రామీణ బ్యాంకులో కేవలం వెయ్యి రూపాయల ప్రీమియంతో ఇన్సూరెన్స్ పాలసీని చేయించుకున్నారు. ఆయన మరణానంతరం, నిబంధనల ప్రకారం లభించాల్సిన రూ. 20 లక్షల బీమా మొత్తాన్ని బ్యాంకు అధికారులు మృతుడి భార్య వసుంధరకు అందజేశారు. బుధవారం బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో సోనాల దక్కన్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్ భార్గవి, గ్రామ సర్పంచ్ పూజ చేతుల మీదుగా ఆమెకు ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజినల్ మేనేజర్ గిర్మోజి నాయక్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బ్యాంకుల్లో ఇన్సూరెన్స్ పాలసీలను చేయించుకోవాలి. స్వల్ప ప్రీమియంతోనే భవిష్యత్తులో ఆపద సమయంలో కుటుంబానికి ఎంతో ఆర్థిక భద్రత లభిస్తుంది" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి. నందురెడ్డి, అకౌంటెంట్ రమేష్, క్యాషియర్ ఎం. రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె ప్రభావం.. డిపోకే పరిమితమైన బస్సులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ కార్మికుల సమ్మెతో జిల్లాలో బస్సుల రాకపోకలు బుధవారం తీవ్రంగా ప్రభావితమయ్యాయి. సమ్మె కారణంగా చాలా మార్గాల్లో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల నాయకులు సమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌తో పాటు పలు మండల కేంద్రాల్లో కూడా బస్సుల రాకపోకలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచే బస్టాండ్‌కు చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూసినప్పటికీ చాలా మార్గాల్లో బస్సులు అందుబాటులో లేకపోవడంతో నిరాశ చెందారు. బస్సులు నడవకపోవడంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆటోలు, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాల్లో అధిక చార్జీలు చెల్లించి ప్రయాణించాల్సి రావడంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. సమ్మె నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆర్టీసీ డిపో వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ బాలాజీ వరప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి డిపోను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలో రాబోయే రోజుల్లో బస్సుల రాకపోకలపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.






బెల్లంపల్లి స్టేషన్‌లో

# సూపర్ ఫాస్ట్ రైళ్లు ఆపాలి

**డీఆర్‌ఎంకు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి వినతి**

**సానుకూలంగా స్పందించిన డీఆర్‌ఎం కృష్ణన్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్ డీఆర్‌ఎం గోపాల కృష్ణన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయననూ బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలిపివేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి డీఆర్‌ఎం గోపాలకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక రైల్లో బెల్లంపల్లికి వచ్చిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసి పలు సమస్యల్ని తీర్చాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వేకు ఏటా కోట్ల రూపాయల ఆదాయం అందిస్తున్న బెల్లంపల్లి స్టేషన్‌లో జీటీ, కేరళ, నవజీవన్, హజ్రత్ నిజాముద్దీన్, ఓకాపురి, వందే భారత్ వంటి కీలక రైళ్లను నిలపాలని ఆమె కోరారు. అలాగే స్టేషన్‌లో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పూర్తి స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, ఆర్పీఎఫ్ ఔట్‌పోస్ట్‌ను సర్కిల్ కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించాలని విన్నవించారు. వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎస్కలేటర్లు, లిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల కోసం ఏటీఎం సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుడా 10వ వార్డు రైల్వే కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. అందుకు గాను మురుగు కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విన్నవించిన సమస్యలపై డీఆర్‌ఎం సానుకూలంగా స్పంచారు. జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఆర్‌ఎంను కలిసిన వారిలో కౌన్సిలర్లు డీకొండ పద్మ, కాంపల్లి రాజం, కాంగ్రెస్ నాయకులు దావా రమేష్, కంకటి శ్రీనివాస్, రాజలింగు, నెల్లి రమేష్, పోచంపల్లి హరీష్, నీలి కృష్ణ, ఈశ్వర్ ఉన్నారు.

# ఎక్కడికక్కడ సమ్మెతో నిలిచిన ఆర్టీసీ బస్సులు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ యాజమాన్యంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆ సంస్థ కార్మికులు సమ్మెబాట పట్టారు. అర్ధరాత్రి నుంచే ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోయాయి. ప్రతి రోజు వేలాది మంది ప్రయాణికులను ఒక చోటి నుంచి మరొక చోటికి తరలిస్తున్న ఆర్టీసీ కార్మికులు బుధవారం నుంచి సమ్మె చేస్తున్న నేపథ్యంలో బస్సులు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. సమ్మె మొదటి రోజు కాస్త ఉద్రిక్తత చోటు చేసుంది. పోలీసులు, రవాణా శాఖాధికారులు డిపో వద్దకు చేరుకొని అద్దె బస్సులు నడిపేలా చేస్తున్న ప్రయత్నాలు కొంత వరకు సఫలమైనప్పటికీ పూర్తి స్థాయిలో విజయవంతం కాలేదు. కాగా ఆసిపాబాద్ డిపోలో మొత్తం 50 ప్రభుత్వ, 27 అద్దె బస్సులు నడుస్తున్నాయి. దీంతో ప్రతి రోజు రూ.16 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఆర్టీసీ కార్మికులు సమ్మెతో మొదటి రోజు కేవలం ఏడు అద్దె బస్సులు మాత్రమే నవగా మిగితా బస్సులు ఆగి పోయాయి. ఆర్టీసీ కార్మికులు సమ్మె గురించి అవగాహన లేక వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి చేరుకున్న ప్రజలు బస్టాండ్ వద్ద ఎదురు చూస్తు ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉద యం వేళ విద్యార్థులు బస్సులు అందుబాటులో లేక పోవడంతో ఇబ్బందులు పడ్డా్. దీంతో ఆలోలకు అత్యధికంగా డబ్బులు చెల్లించి వెళ్లాల్సిన పరిస్థితులు వచ్చింది. కాగా ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ దేవపాలతో కలిసి స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్, సీఐ సతీష్, ఎంవీఐ మోహన్‌లు ప్రైవేటు బస్సులను నడిపే ప్రయత్నం చేశారు. అయితే ఏఐటీయూసీ నాయకులు దివాకర్, ఉపేందర్‌ల సూచనలతో అద్దె బస్సుల డ్రైవర్లు కూడా డూటీ చేయడానికి నిరాకరించడంతో కేవలం ఏడు బస్సులు మాత్రమే నడిచాయి. అధికారులు చేసిన ప్రతయ్నం పూర్తిగా ఫలించలేదు. డిపో నుంచి మొట్ట మొదట ఆదిలాబాద్‌కు వెళ్లడా నికి బయలుదేరిన అద్దె బస్సును బస్టాండ్ బయట ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. దీంతో స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని పక్కకు తప్పించి బస్సును పంపించేశారు. ఆ సమ యంలో ఇరువురి మధ్య కొంత తోపుటాట జరిగి ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రతి బస్సుకు ఇద్దరేసి చొప్పున పోలీసు సిబ్బందిని కేటాయించి నడిపించారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..**
ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ ఆకాష్ అన్నారు. బస్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్‌లు వెంకటేశ్వర్లు, బాలాకృష్ణ, సలాంబీన్ అహ్మద్, నాయకులు శ్రీనివాస్, అలీబీన్ అహ్మద్‌లతో కలిసి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు తమ సంపూర్ణ మద్దతు కార్మికులకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నిసార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## 14వ వార్డులో సమస్యల పరిష్కారానికి శ్రీకారం

**స్పందించిన మున్సిపల్ వైస్ చైర్మన్**
**ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి అధికారులు**
**సోఫీ నగర్ కాలనీలో ముమ్మరంగా మొదలైన అభివృద్ధి పనులు**
**వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి చొరవపై హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**
నిర్మల్ పట్టణంలోని 14వ వార్డు, సోఫీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి వేగంగా స్పందించారు. వార్డులో ఉన్న సమస్యల గురించి కాలనీవాసులు, స్థానిక నాయకులు బుధవారం వైస్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గణేష్ చక్రవర్తి, తక్షణమే సంబంధిత అధికారులను సంఘటనా స్థలానికి పంపారు. అధికారుల బృందం పనులను వెంటనే ప్రారంభించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. తమ విన్నపాన్ని గుర్తించి, సమస్య పరిష్కారం దిశగా వైస్ చైర్మన్ చూపిన చొరవను కాలనీ ప్రజలు అభినందించారు. కాలనీలోని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో ఇంటి పన్ను 100% వసూలు చేయాలి

**ఖానాపూర్ ఎంపీడీవో రాధా రాథోడ్**

**ఖానాపూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లో ఇంటి పన్ను 100% వసూలు చేయాలని ఎంపీడీవో రాదా రాథోడ్ గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు ఇజిఎస్, ఐకేపీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత సక్రమంగా నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, సగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు సక్రమంగా నిర్వహించి, ఉపాధి కూలీలకు ప్రతిరోజు పనిని కేటాయించి హాజరు సరిగా నమోదు చేయాలని ఆమె



సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ సి. హెచ్ రత్నాకర్ రావు, ఐకెపి, ఈజీఎస్, సిబ్బంది రమేష్ ,మల్లేష్ , పంచాయతీల సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.29 కోట్లతో పలు అభివృద్ధి పనులు



**జాఫ్రాపూర్‌లో కెనాల్ పునరుద్ధరణ, సంగేంపేటలో చెరువు మరమ్మతులకు శ్రీకారం**
**ఈ పనులు పూర్తయితే రైతులకు ఎంతో మేలు**
**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
జాఫ్రాపూర్ గ్రామంలో రూ.63.5 లక్షలతో సరస్వతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పునరుద్ధరణ, సంగేంపేట గ్రామంలో రూ.66.4 లక్షలతో చెరువు తూము అలుగు మరమత్తు పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సొన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో రూ.63.5 లక్షలతో సరస్వతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పునరుద్ధరణ నిర్మాణ పనులకు, సంగేంపేట గ్రామంలో రూ.66.4 లక్షలతో చెరువు తూము అలుగు మరమ్మత్తుల పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ మరమ్మత్తుల పనులు పూర్తయితే రైతులకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, సరికేల గంగన్న, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, సర్పంచ్ లు రాజు రెడ్డి, మారీ విలాస్, మల్లేష్, నరేష్, నర్సారెడ్డి, చా నర్సారెడ్డి, రాజేశ్వర్, భూమా రెడ్డి, ప్రశాంత్, గంగారెడ్డి, మక్కన్న, తో పాటు విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బస్సులో 'ఒక్కరే' ప్రయాణీకుడు

**బోసిపోయిన నిర్మల్-భైంసా రూట్**
**నిత్యం రద్దీగా ఉండే రూట్‌లో వింత దృశ్యం**
**మహాలక్ష్మి పథకం వేళ..**
**బోసిపోయిన బస్సు సర్వీసులు**
**ఆర్టీసీ సమ్మెతో ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**
సాధారణంగా 'మహాలక్ష్మి' పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సులు ప్రయాణీకులతో కిక్కిరిసిపోతున్నాయి. కనీసం సీటు దొరకడం మాట అటుంచి, నిలబడటానికి కూడా చోటు దొరకని పరిస్థితిని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. కానీ, ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో బుధవారం నిర్మల్–భైంసా రూట్‌లో దీనికి పూర్తి భిన్నమైన దృశ్యం ఆవిష్కృతమైంది. నిర్మల్ డిపోకు చెందిన ఓ బస్సు భైంసా నుంచి బయలుదేరి నిర్మల్‌కు చేరుకోగా, అందులో ప్రయాణించింది కేవలం ఒక్క ప్రయాణీకుడు మాత్రమే. ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రయాణికులు రాకపోకలను తగ్గించుకోవడంతో బస్సు పూర్తిగా బోసిపోయింది. ప్రయాణీకుల రద్దీతో హోరెత్తే ఈ రూట్‌లో, డ్రైవర్ తప్ప మరొకరు లేని బస్సు దృశ్యం వింతగా అనిపించినప్పటికీ, సమ్మె వల్ల ప్రయాణికులు ఎంతటి ఇబ్బందులు పడుతున్నారో ఘటన స్పష్టం చేస్తోంది.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఎటువంటి ఆధారాలు లేకుండా పశువులను తరలిస్తున్న వాహనాన్ని బెల్లంపల్లి 3 టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ మూలమలుపు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, అతివేగంగా వస్తున్న ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, తాగునీరు, ఆహారం లేకుండా పరిమితికి మించి పశువులను క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఏడు ఆవులు, ఒక కోడెను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించారు. పెద్దపల్లికి చెందిన రామ్ టెంకి పరమేష్, గౌస్ ఖాన్ అనే ఇద్దరు వ్యక్తులు చింతలమానపల్లి సంతలో కొనుగోలు చేసి సిద్దిపేటలోని కసాయి వాడికి విక్రయించడానికి తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్సై తెలిపారు.

## పేదల వైద్యుడు.. ఇకలేరు



**ఆపద్బాంధవుడు డాక్టర్ సురేందర్ హఠాన్మరణం**
**నిత్యం పేదలకు అండగా నిలిచిన సేవామూర్తి**
**మెరుగైన వైద్యం అందించిన గొప్ప వ్యక్తిత్వం**
**ముథోల్ నియోజకవర్గంలో విషాదఛాయలు..**

**ముథోల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**
నేనున్నాను, ఆరోగ్యం గురించి భయపడవద్దు.. పైసలు లేవని చింతించకండి, ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందిస్తా" అంటూ నిత్యం పేద రోగులకు కొండంత అండగా నిలిచిన వైద్యుడు, ముథోల్ నియోజకవర్గ ప్రజల ఆత్మీయ వైద్యుడు డాక్టర్ సురేందర్ (నర్సాపూర్–జి సామాజిక ఆసుపత్రి) బుధవారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మృతి వార్త విని నియోజకవర్గ ప్రజలు, తోటి వైద్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. నర్సాపూర్–జి సామాజిక ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సురేందర్, కేవలం వైద్యుడిగానే కాకుండా పేదలకు ఒక ఆత్మీయ బంధువులా ఉండేవారు. ప్రైవేట్ ఆసుపత్రుల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందించడంలో ఆయన చూపిన చొరవ అసాధారణమైనది. సమయపాలన పాటిస్తూ, తోటి ఆరోగ్య సిబ్బందిని సమన్వయం చేస్తూ, ఏ ఒక్క రోగిని నిర్లక్ష్యం చేయకుండా ఆయన అందించిన సేవలు ఎందరో ప్రాణాలను నిలబెట్టాయి. 'దేవుడు మంచి వారికి అన్యాయం చేస్తాడు' అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఆయన ఆరోగ్యంగా, హెల్తీగా ఉండేవారు.. అటువంటి వ్యక్తి మాకు దూరం కావడం తీరని లోటు" అని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక గొప్ప సేవామూర్తిని కోల్పోయామని ముథోల్ ప్రాంత ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. డాక్టర్ సురేందర్ మృతి పట్ల నిర్మల్ జిల్లాలోని వైద్యులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిస్వార్థంగా సేవలందించిన ఒక గొప్ప వైద్యుడిని కోల్పోయామని, ఆయన లేని లోటు ఎవరూ భర్తీ చేయలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డాక్టర్ సురేందర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తాం

కెరమెరి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

పాఠశాల అభివృద్ధికి తన వంతుగా చేయూతనిస్తామని కలెక్టర్ హరిత అన్నారు. సావర్‌ఖేడ గ్రామంలోని ఎంపీఎస్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో బుధవారం కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే సావర్‌ఖేడ పాఠశాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆ స్థాయికి చేరుకోవడానికి గ్రామస్తుల సహకారం మరవలేనిదన్నారు. అలాగే గ్రామాభివృద్ధిఖి అందరు సంఘటితంగా గ్రామ ప్రగతి పథంలో ముందుకు సాగాలని చెప్పారు. గ్రామ సమన్యలను సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. సావర్‌ఖేడ గ్రామ ప్రజలు మద్యానికి దూరంగా ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఈవో లలిత, ఎంఈవో ప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు రంగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ అత్తేశ్వరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు సంపూర్ణ మద్దతు

లక్ష్మణచందా, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

టీజీ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం కోసం వారు చేస్తున్న సమ్మెకు ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మాత్రమే ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారని ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ సాదిక్ వసంతరావు ఉన్నారు.




## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం

నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లా కేంద్రంలోని న్యూ కలెక్టరేట్ రోడ్డులో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. బుధవారం తీర్మాన పత్రాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది గాజుల రవి కుమార్, నల్లూరి పోశెట్టి, కత్తి నరేందర్, ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగ ఫెడరేషన్ సభ్యులకు మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ అందజేశారు. విగ్రహ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావుకు విన్నవించగా వెంటనే స్పందించారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.



# ఖర్గే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

చెన్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

ప్రధాని మోదీని టెర్రరిస్టుగా అభివర్ణించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ దేశ ప్రలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం రాస్తా రోకో నిర్వహించి మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు ఎన్నికల్లో గెలిచి ప్రధాని అయిన మోదీ దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడన్నారు. ప్రపంచదేశాలు మనదేశం వైపు చూస్తున్నాయంటే అది మోదీ ఘనతేనని తెలిపారు. అలాంటి మోదీని టెర్రరిస్టుగా అభివర్ణించడం



సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ నాయకులకు మోదీని అవమానించడం అలవాటుగా మారిందని, దీన్ని దేశ ప్రజలు క్షమించన్నారు. ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, తుమ్మ శ్రీపాల్, వెంకటేశ్వర్, చారి, వెంకటనర్సయ్య, తిరుపతి, శ్రీనివాస్, రాజశేఖర్‌గౌడ్, శివకృష్ణ, వెంకటేష్, మానిక్‌రావు, శంకర్, శ్రీనివాస్, శ్రావణి, స్వరూప, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. నెన్నెల మండలంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నెన్నెల మండలం కుశ్నపల్లిలో బీజేపీ నాయకులు బుధవారం ఖర్గే దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్, మండల మాజీ అధ్యక్షుడు శైలెందర్ సింగ్, నాయకులు లింగంపల్లి మహేష్, రాపల్లి రాజయ్య, పొట్లసిరి సత్యనారాయణ, మండిగ నరేష్, ఊరగొండ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులను సన్మానించిన కలెక్టర్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)



ఇంటర్ ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థులు బుధవారం జిల్లా కలెక్టర్ హరిత సన్మానించారు. ఈ సందర్భంగా జైనూరు ప్రభుత్వ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని ఐశ్వర్య 967, సిర్పూర్(టి) ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థి అఖిల్‌సాయి వరప్రసాద్ 984 మార్కులు, కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి విశాల్ ఎంపీసీలో 945, తిర్యాణి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి నాగరాజు ఎంపీసీలో 946 వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని మంగళ బైపీసీలో 954 మార్కులు, దహెగాం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎల్కరి సంతోష్ సీఈసీలో 906 మార్కులు సాధించారని చెప్పారు. జిల్లాలో మొత్తం 15 మంది విద్యార్థులు జిల్లా టాపర్‌లుగా నిలవగా వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.



## సమ్మె సమయంలో హింసకు పాల్పడితే చర్యలు

మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రామ గుండం పోలీస్ కమిషన రేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా దాడులు, బెదిరింపు లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం సీపీ అంబర్ కిశోర్‌ఝా హెచ్చరించారు. సమ్మెసమయంలో విధుల్లో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లు, అలాగే అద్దె బస్సుల యజ మానులను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం, ఇండ్లపై దౌర్జన్యాలకు దిగడం వంటి ఘటనలు పోలీస్‌శాఖ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ఎవరైనా చట్ట విరు ద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగం కోసం వచ్చే వారికి పూర్తిరక్షణ కల్పిస్తామని, ఎవరైనా బెదిరింపులు, దాడులు చేస్తే వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం కోసం రామగుండం పోలీస్ కమిషరేట్‌లో కంట్రోల్ రూమ్‌నెం. 8712656597, డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ, కార్మికులకు సమ్మె చేయడం ఇష్టం లేకపోయినా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం, ఔట్‌సోర్సింగ్ మరియు హైదీ డ్రైవర్లను విలీనం చేయడం, మహాలక్ష్మి పథకం బకాయిలు చెల్లించడం, 2021 వేతన సవరణ అమలు చేయడం, ప్రైవేటీకరణను నిలిపివేయడం వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ ప్రైవేట్ చేతుల్లో ఉన్న బస్సులను జాతీయం చేసి ప్రజల ఆస్తిగా మార్చారని, ప్రస్తుతం అద్దె బస్సులు, ఈవీ బస్సుల పేరుతో మళ్లీ ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ చర్యల వల్ల వేలాది కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎల్పుల అశోక్, జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కార్మికులు మంజుల, ప్రేమేల, షఫీ, బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ అర్హత సాధించిన బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు



బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)

బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్సీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న విద్యార్థులు 15 మంది అడ్వాన్ అర్హత సాధించారు. మొత్తం 33 మంది జేఈఈ పరీక్షలకు హాజరు గాక అందులో 15 మంది విద్యార్థులు అడ్వాన్స్ అర్హత సాధించారని గౌరవ ప్రిన్సిపాల్ ఆఖరి విజయసాగర్ తెలిపారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అర్హత అయిన విద్యార్థులతో అడ్వాన్స్ పరీక్షలో బాగా రాణించాలని దేశంలోని అత్యున్నతమైన విద్యాసంస్థలైన ఐఐటీలో సీట్లు సంపాదించి ఈ దేశానికి రాష్ట్రానికి సేవ చేయాలని దిశా నిర్దేశ చేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులను అభినందించారు. మంచిర్యాల జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ రెసిడెన్షియల్ సీ ఓ ఈ కళాశాల నుంచి 15 మంది విద్యార్థులు అర్హత సాధించడం పట్ల కలెక్టర్ విద్యార్థులను అభినందించి పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి సేవలు కుటుంబానికి అండగా ఉంటాయని తెలిపారు. డిసిఓ రమా కళ్యాణి విద్యార్థులను అభినందించారు. గిరిజ ఫోన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యాపక బృందం విద్యార్థులకు పుష్పగుచ్ఛమిచ్చి అభినందిస్తూ ఫైనల్స్ ఎగ్జామ్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.



## సిర్పూర్ పేపర్ మిల్లులో తక్షణమే
# ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి

**10 మెన్ కమిటీ రద్దు చేయాలని కార్మిక జేఏసీ డిమాండ్**
**మాజీ ఎమ్మెల్యే కోనప్పను కలిసి విన్నవించిన కార్మికులు**
**యాజమాన్యం చేస్తున్న చీకటి ఒప్పందాలను ఆపాలి**

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నిజాం కాలంలో 1938లో స్థాపించబడిన సిర్పూర్ పేపర్ మిల్లులో తక్షణమే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని కార్మికులు డిమాండ్ చేశారు. 2018లో పునఃప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించకుండా, యాజమాన్యం తనకు అనుకూలంగా ఉన్న కొందరితో కలిసి చీకటి ఒప్పందాలు చేసుకుంటూ మిల్లును నడుపుతోందని ఆరోపించారు. కార్మికుల హక్కులు అడిగిన వారి పై సస్పెన్షన్‌లు, నోటీసులు జారీ చేస్తూ శ్రమను దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో '10 మెన్ కమిటీ'ను వెంటనే రద్దు చేయాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను పేపర్ మిల్ కార్మిక సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి బుధవారం వినతి పత్రం అందజేశాయి. జేఏసీ నాయకులు మాట్లాడుతూ పేపర్ మిల్లులో వెంటనే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని, కమిటీని రద్దు చేయాలని యాజమాన్యానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన రాలేదన్నారు. అందుకే కార్మిక సంఘాలకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోనేరు కోనప్పను కోరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సానుకూలంగా స్పందిస్తూ, తాను ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటానని చెప్పారు. జేఏసీకి పూర్తి మద్దతు ప్రకటిస్తూ, యాజమాన్యం కొందరితో కుమ్మక్కై రహస్య ఒప్పందాలు చేసుకుని కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి రహస్య ఒప్పందాలు జరగకుండా, కార్మికుల ఎన్నికల ద్వారానే ఒప్పందాలు జరగేలా తాను కీలక పాత్ర పోషిస్తానని హామీ ఇచ్చారు.న



## సావర్‌కేడలో
# గ్రాడ్యుయేషన్ డే

**కెరమెరి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం జిల్లా, సిర్పూర్, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం సావర్‌కేడ గ్రామ ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండటం అభినందనీయమని కలెక్టర్ హరిత తెలిపారు. బుధవారం సావర్‌కేడ గ్రామ పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మద్యపాన వ్యసనం లేకుండా జీవించడంలో సావర్‌కేడ గ్రామానికి సర్టిఫికెట్‌కు అర్హత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల సామర్థ్యాలు పెంచడం శ్లాఘనీయమని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల
# కోసం దరఖాస్తులు స్వీకరణ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా, తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆదిలాబాద్ ఆర్ఎం విజయభాను తెలిపారు. డ్రైవర్లకు హెవీ వెహికల్ లైసెన్స్, 18 నెలల అనుభవం, కండక్టర్లకు పదవ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి. ఆసక్తిగల అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో డిపో మేనేజర్లను సంప్రదించాలి. ఈ నియామకాలు సమ్మె కాలానికి మాత్రమే వర్తిస్తాయి.

# ఖానాపూర్ మున్సిపల్ సమావేశం వాయిదా

**మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్**
**ఖానాపూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన అనంతరం మొదటి సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ బిజీ షెడ్యూల్ కారణంగా హాజరు కాకపోవడంతో గౌరవార్థం మొదటి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తదుపరి తేది మళ్లీ ప్రకటిస్తామని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్మన్



షోయబ్, కమిషనర్ సుందర్ సింగ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కుటుంబానికి 'ఆపన్నహస్తం'

## మానవత్వం చాటుకున్న ఉప సర్పంచ్

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**
ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే నిజమైన మానవత్వం ఉందని దేగామ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బొడ్డు భోజన్న నిరూపించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గోదుమాల లక్ష్మణ్ కుటుంబానికి ఆయన అండగా నిలిచి, తన వంతు సహకారాన్ని అందించారు. గోదుమాల లక్ష్మణ్ తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారులు మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప సర్పంచ్ బొడ్డు భోజన్న వెంటనే స్పందించి, తన వంతుగా రూ. 5,000 నగదును సాయంగా అందజేశారు. అలాగే, వార్డు సభ్యుడు కొడారి శ్రీకాంత్ తన మిత్రబృందంతో కలిసి ఆ కుటుంబానికి కావాల్సిన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.



ప్రజాప్రతినిధుల సేవాభావాన్ని గ్రామస్తులు ఘనంగా ప్రశంసించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి బాసటగా నిలిచిన వారిని చూసి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నానం రమణయ్య, ప్రశాంత్, హరీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ విద్యాసంస్థలకు
# ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**మందమర్రి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన జ్ఞాన నిర్మాణం కోసం పరితపించే కాన్వోకేషన్ డే వేడుకలు ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్నారని మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని, పై తరగతులకు వెళ్లుతున్న విద్యార్థులకు కాన్వోకేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ హాజరై, ఐదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి వల్ల నేడు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా నాణ్యమైన మెరుగైన విద్యను పిల్లలకు అందించడంలో ముందంజలో ఉందని కొనియాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని ఉపాధ్యాయులు అహర్నిశలు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు సహకరిస్తున్న విధానంతో మండలంలోనే ఉన్నతమైన పాఠశాలగా ఈ పాఠశాల నిలిచిందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, విద్యార్థులు అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నాయని తెలిపారు. వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తూ, శాస్త్రీయ పద్ధతులలో, ప్రత్యక్ష బోధన పద్ధతులతో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నాయన్నారు. మండలంలోని అత్యధిక విద్యార్థులు ఫిల్టర్ బెడ్ ఎంపిపిఎస్ పాఠశాలలో చేరి, విద్యను అభ్యసిస్తున్నారని, ఈ పాఠశాల ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరుకాగా, ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ముఖ్యంగా అంబేద్కర్ ఆశయాల రూపకంగా విద్యార్థులు చేసిన నృత్య రూపకం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీం పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనుక రవి,మంజుల, అమ్మ ఆదర్శం పాఠశాల చైర్మన్ దూలం అంజలి, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చారి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యమే దేశాభివృద్ధికి పునాది

**గుడిరేవు అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ నిర్వహణ**
**పౌష్టికాహారం ప్రాముఖ్యతపై గర్భిణులు, తల్లులకు అవగాహన**
**జన్నారం, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):**
చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి సూచించారు. బుధవారం దండేపల్లి మండలంలోని గుడిరేవు అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కళావతి మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారితో ఎక్కువ సమయం గడుపుతూ మంచి అలవాట్లను నేర్పించాలని కోరారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని



ఆమె వివరించారు. అనంతరం, చిన్నారులకు అన్నప్రాసన ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, గర్భిణులు పాల్గొన్నారు.




## సమ్మెతో ఎక్కడికక్కడే
# నిలిచిన ఆర్టీసీ బస్సులు

- ప్రయాణికులులేక వెలవెలబోయిన బస్టాండ్‌లు
- రాకపోకలకు ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు..

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె కారణంగా బుధవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి బస్సులన్నీ ఎక్కడివక్కడే నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిత్యం ప్రయాణికులతో కళకళలాడే బస్టాండ్‌లు సమ్మె కారణంగా పూర్తిగా బోసిపోయాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ, ఎన్నికల నిర్వహణ సహా మొత్తం 32 సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. 41 రోజుల కిత్రం ఇచ్చిన సమ్మె నోటీసుకు స్పందించిన ప్రభుత్వం ఆర్టీసీ జేఏసీని చర్చలకు ఆహ్వానించినప్పటికీ అవి ఫలించకపోవడంతో ఉద్యోగులు సమ్మెకు పూనుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడంతో సమ్మెకు దిగినట్లు జేఏసీ నాయకులు చెబుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించకుండా చర్చల పేరుతో కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కాలయాపన చేస్తుండటంతో విధిలేని పరిస్థితుల్లో రోడ్లపైకి వచ్చినట్లు కార్మికులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈయూ, టీఎంయూ, టీజేఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, ఐఎన్టీయూసీ (ఎస్‌డబ్ల్యూయూ) యూనియన్ల నేతృత్వంలో ఏర్పడ్డ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు పూనుకున్నారు. ఉద్యోగుల సమ్మె కారణంగా ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కొన్ని చోట్లా పోలీసులు బస్సులు నడపాల్సిందిగా సిబ్బందిపై ఒత్తిడి తెచ్చినప్పటికీ ఉద్యోగులు ససేమిరా అనడంతో సర్వీసులు కదల్లేదు. మంచిర్యాల డిపో నుంచి దాదాపు వందకుపైగా బస్సులు నిలిచిపోగా, ప్రయాణికులు రాకపోకలకు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ ఆదేశాలతో డిపో నుంచి 54 ఆర్టీసీ అద్దె బస్సులను నడపడంతో ప్రయాణికులు కొంతమేర ఊపిరి పీల్చుకున్నారు. ఉద్యోగుల సమ్మె కారణంగా డిపో పరిధిలో రోజుకు రూ. 30 లక్షల మేర నష్టం వాటిల్లనున్నట్లు అధికారులు తెలిపారు. సమ్మె కారణంగా ప్రయాణికులతో నిత్యం కళకళలాడే మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ బుధవారం బోసిపోయింది.

**ఉచిత ప్రయాణానికి నిరాకరణ...**
ఆర్టీసీ సమ్మె కారణంగా అద్దె బస్సులు నడిచినప్పటికీ వాటిలో మహిళలకు ఉచిత ప్రయాణానికి సిబ్బంది నిరాకరించారన్న ఆరోపణలు వినిపించాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు రాష్ట్రవ్యాప్త ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. సమ్మె నేపథ్యంలో పలు అద్దె బస్సుల డ్రైవర్లు ఆధార్ కార్డు చూపించిన మహిళల నుంచి కూడా బలవంతంగా చార్జీలు వసూలు చేసినట్లు సమాచారం. ఇదేంటని ప్రశ్నించిన వారిని ఉన్న ఫలంగా బస్సు నుంచి దించివేసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. వివిధ స్టేజీల వద్ద మహిళలు బస్సులను చేయెత్తి ఆపినప్పటికీ డ్రైవర్లు వాహనాన్ని నిలవరించడకుండా వెళ్లడంతో ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దగ్గర ప్రయాణాలకు టాటా ఏస్‌లు, ఆటోలను ప్రజలు వినియోగించారు.

**మంచిర్యాలలో ఉద్రిక్తత....**
అద్దె బస్సులను ప్రైవేటు డ్రైవర్లు నడుపుతుండగా, కండక్టర్ లేకుండా వెళ్లాలనే ఆదేశాలను వారు ఖాతరు చేయలేదు. కండక్టర్ లేకుండా విధులు నిర్వహించేందుకు నిరాకరించిన ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై పోలీసులు చేయి చేసుకున్నారన్న ఆరోపణలతో మంచిర్యాల డిపో గేటు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. డ్రైవర్‌పై చేయిచేసుకోవడంపై పోలీసులతో సిబ్బంది వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేయడంతో తీవ్రఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏసీపీ ప్రకాశ్ స్పందించి కార్మికులను సముదాయించడంతో వివాదం సద్దు మణిగింది.

# వన మహోత్సవానికి శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి




- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- మొక్కలు నాటే కార్యక్రమంపై ముందస్తు ప్రణాళికలు
- గతంలో నాటిన మొక్కల వివరాలపై అధికారులతో సమీక్ష
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి కలెక్టర్ ఆదేశం

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సైజ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులపై దాడి
# భయాందోళనలో క్యాంపస్

- రాష్ డ్రైవింగ్‌ను ప్రశ్నించినందుకు యువకుల వీరంగం
- క్యాంపస్ దాటి బయటకు రావాలంటేనే వణుకుతున్న విద్యార్థులు
- ఘటనపై స్పందించిన ఎస్ఐ
- ఫిర్యాదు అందితే కఠిన చర్యలు

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా గుడిపేటలోని వైద్య కళాశాల విద్యార్థులపై స్థానిక యువకులు దాడి చేసి గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. వైద్య కళాశాల హాస్టల్‌లో ఉండే వైద్యవిద్యార్థులు ఆదివారం రాత్రి అవసరమైన సామగ్రి కొనేందుకు కళాశాల నుంచి బయటికి వచ్చారు. ఈ క్రమంలో స్థానికంగా ఉండే ఓ ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి విద్యార్థుల ముందు కట్ కొట్టుకుంటూ వెళ్లారు. 'మా ముందు నుంచి అంత స్పీడ్‌గా ఎందుకు కట్ కొడుతూ వెళ్తున్నారు' అంటూ ఆ యువకులను విద్యార్థులు ప్రశ్నించారు. 'ఇది మా ఊరు రోడ్డు.. మీరు ఇక్కడి నుంచి నడవొద్దు' అంటూ వైద్య విద్యార్థులపై స్థానిక యువకులు దాడి చేశారు. ఘటనలో ఓ విద్యార్థికి గాయాలైనట్లు తెలిసింది. వెంటనే వైద్య విద్యార్థులు డయల్ 100కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో దాడి చేసిన యువకులు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనతో వైద్య విద్యార్థులు భయపడుతున్నారు. ఏదైనా అవసరం ఉంటే క్యాంపస్ నుంచి బయటికి వెళ్లక తప్పదని, ఇలాంటి పరిస్థితుల్లో బయటివెళ్లాలంటేనే భయమోస్తుందని వాపోతున్నారు. వైద్య కళాశాల హాస్టల్‌లో ఉండే విద్యార్థిని, విద్యార్థులతో పాటు అందులో పని చేసే సిబ్బంది నిత్యం మెయిన్ రోడ్డు నుంచి కళాశాలకు వస్తూ వెళ్తుంటారు. ఈ విషయంతో కళాశాలలో సంప్రదించగా గొడవ జరిగిన విషయం వాస్తవమని, స్థానికులతో మాట్లాడుతున్నామని భవిష్యత్‌లో పునరా వృతంకాకుండా చూస్తామన్నారు. విషయమై స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. డయల్ 100కు కాల్ చేశారని, కానీ మీము వెళ్లేలోపే అక్కడ ఎవరూ కనిపించలేదన్నారు. ఘటనపై ఫిర్యాదు రాలేదని, ఎవరైనా వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## నిబంధనల ప్రకారం
# చర్యలు తీసుకోవాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకో పైలట్లకు ఎఫ్ఎస్‌డీని
# మినహాయించాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
లోకో పైలట్లకు ఎఫ్ఎస్‌డీని మినహాయించి ఆపరేటింగ్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఎఫ్ఎస్‌డి బాధ్యతలు అనుసంధానం చేయాలని ఆలిండియా లోకో పైలట్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ వేణుగోపాల్ కృష్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఎఫ్ఎస్‌డీ విధానాన్ని లోకో పైలట్లకు అంటూ పెట్టవద్దని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.







## తుఫాను వచ్చేది అప్పుడే!

అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ సినిమా ఈ ఏడాది జూన్‌లో వస్తుందనుకుంటే... అది కాస్త వచ్చే సంవత్సరానికి వాయిదా పడింది. ఆ విషయాన్ని నిర్మాణ సంస్థలు మంగళవారం అధికారికంగా ప్రకటించాయి. ఎన్టీఆర్ కొత్త సినిమా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సంగతి తెలిసిందే. టీ - సిరీస్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు రూపొందిస్తున్నాయి. నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. 2024లో ప్రారంభమైన ఈ సినిమా చిత్రీకరణ అనుకున్నంత వేగంగా ముందుకు సాగలేదు. దాంతో ఎప్పటికప్పుడు విడుదల ప్రణాళికలు మారుతూ వచ్చాయి. వచ్చే ఏడాది జూన్ 11న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా ప్రకటిస్తూ, నిర్మాణ సంస్థలు మంగళవారం ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశాయి. 'తుపాను తన లక్ష్యాన్ని కనుక్కున్నప్పుడు...' అంటూ నిర్మాణ సంస్థలతోపాటు, 'తన పాలన, తన నేల...' అనే వ్యాఖ్యని జోడిస్తూ కథానాయకుడు ఎన్టీఆర్ ఆ పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజుని పురస్కరించుకుని ఈ ఏడాది మే 20న ప్రచార చిత్రాన్ని విడుదల చేయనున్నారు. 'సలార్' తర్వాత ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. చిత్రబృందం మాత్రం సినిమా పేరుని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా తెలుగుతోపాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఎన్టీఆర్ శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఛాయాగ్రహణం: భువన్‌గౌడ, ప్రొడక్షన్ డిజైన్: చలపతి.



## కొరటాల దర్శకత్వంలో బాలకృష్ణ!

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ కొత్త కబురు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దీనితో పాటే సమాంతరంగా మరో చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. దీనికోసం దర్శకుడు కొరటాల శివతో చేతులు కలుపుతున్నట్లు సమాచారం. నిజానికి ఇటీవల ఆయనకు యువ దర్శకులు వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల కథలు వినిపించినట్లు వార్తలొచ్చాయి. కానీ, ఇప్పుడు తదుపరి సినిమా కోసం కొరటాలకు పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు పూర్తయ్యాయని.. సుధాకర్ చెరుకూరి దీన్ని నిర్మించనున్నారని.. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని తెలుస్తోంది.

## సంయుక్త పెళ్లి గోల!

వరుస విజయాలతో టాలీవుడ్‌లో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ గురించి సోషల్ మీడియాలో మరోసారి పెళ్లి వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. గతంలోనూ ఆమె వివాహం గురించి రకరకాల పుకార్లు రాగా, అప్పట్లో సంయుక్త స్వయంగా స్పందించి వాటికి చెక్ పెట్టారు. తన వ్యక్తిగత విషయాల కంటే ఒక నటిగా తన పనిని, నటనను మాత్రమే గమనించాలని కోరుతూ ఆ వార్తలను సున్నితంగా కొట్టిపారేశారు. అయితే ఇప్పుడు మళ్ళీ అదే స్థాయిలో ఆమె పెళ్లి గురించి ఫిలిం నగర్ వర్గాల్లో చర్చ మొదలైంది.ప్రస్తుతం 30 ఏళ్ల వయసున్న సంయుక్త, తెలుగుతో పాటు తమిళ, మలయాళ భాషల్లో క్రేజీ ప్రాజెక్టులతో కెరీర్ పీక్ స్టేజ్‌లో కొనసాగుతున్నారు. ఇలాంటి కీలక సమయంలో పెళ్లి నిర్ణయం తీసుకుంటారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నప్పటికీ, కొందరు మాత్రం రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్ల బాటలోనే సంయుక్త కూడా పెళ్లి తర్వాత కెరీర్‌ను కొనసాగించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఆమె నిఖిల్ సరసన భారీ పీరియడ్ డ్రామా 'స్వయంభు' చిత్రంతో పాటు 'బ్లాక్ గోల్డ్' అనే మరో ఆసక్తికర ప్రాజెక్టులోనూ నటిస్తున్నారు. చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంయుక్త, తాజాగా వైరల్ అవుతున్న ఈ పెళ్లి పుకార్లపై ఈసారి ఎలా స్పందిస్తారో చూడాలి. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఆమె అధికారికంగా స్పందించే వరకు వేచి చూడాల్సిందే.




# 'ఉద్యోగాల విజయలక్ష్మి'.. పట్టుదలే ఆమె ఆయుధం

- ఎస్జీటీ నుంచి ప్రిన్సిపాల్ స్థాయికి
- 'ఉద్యోగాల విజయలక్ష్మి' స్ఫూర్తిదాయక ప్రస్థానం
- 2005లో ఉపాధ్యాయురాలిగా మొదలైన ప్రయాణం
- నేడు కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు
- నిర్మల్‌కు చెందిన ఆదుముల్ల విజయలక్ష్మి సక్సెస్ జర్నీ
- పట్టుదలతో ఎదిగిన వైనంపై సర్వత్రా హర్షం..

**సంకల్పం ఉంటే ఎంతటి ఎత్తునైనా అధిరోహించవచ్చు అనడానికి నిర్మల్‌కు చెందిన ఆదుముల్ల విజయలక్ష్మి ఒక నిలువెత్తు నిదర్శనం. 2005లో ఒక సాధారణ ఎస్జీటీగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి, నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టే వరకు ఆమె సాగించిన ప్రయాణం అసామాన్యమైనది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో చదువుకుని, అదే వ్యవస్థలో అంచలంచెలుగా ఎదుగుతూ, తన నిరంతర కృషి మరియు ప్రతిభతో 'ఉద్యోగాల విజయలక్ష్మి'గా గుర్తింపు పొందిన ఆమె విజయగాథ.. నేటి తరం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తోంది.**

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని, అదే ప్రభుత్వ వ్యవస్థలో అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడం అభినందనీయం. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ఆదుముల్ల విజయలక్ష్మి గారు తన నిరంతర కృషితో 'ఉద్యోగాల విజయలక్ష్మి'గా పేరు తెచ్చుకున్నారు. ఎస్జీటీ స్థాయి నుంచి నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందడం ఆమె పట్టుదలకు నిదర్శనం. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకున్న విజయలక్ష్మి, ఎంఎస్సీ జువాలజీ పూర్తి చేశారు. తన ప్రతిభతో ఉద్యోగాల్లో సత్తా చాటారు. 2005లో: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీఎస్సీ ద్వారా ఎంపికై, వేమనపల్లి మండలంలో ఎస్జీటీగా మొదటిసారిగా విధుల్లో చేరారు. 2007లో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై, బోథ్ జూనియర్ కళాశాలలో జంతు శాస్త్రం (జువాలజీ) బోధకురాలిగా పనిచేశారు. 2016–18 మధ్య: నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. నేడు తన అద్భుతమైన పనితీరు, అర్హతతో తాజాగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పని చేస్తూనే, ఉన్నత విద్యను కొనసాగిస్తూ.. క్రమశిక్షణతో పని చేసిన విజయలక్ష్మి ప్రస్థానం నేటితరం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుందని తోటి ఉపాధ్యాయులు, అధికారులు ఆమెను అభినందిస్తున్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు
# బీజేపీ సంపూర్ణ మద్దతు
### ఉట్నూర్‌లో నిలిచిపోయిన బస్సు సర్వీసులు

**ఉట్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం ఉట్నూర్ ఆర్టీసీ డిపో ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. ఈ సమ్మెకు స్థానిక భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల సమ్మెతో ఉట్నూర్ ఆర్టీసీ డిపో వద్ద బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న కార్మికులనుద్దేశించి బీజేపీ నేతలు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకులు శ్రీపతి లింగ గౌడ్ మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరిత్రీని కాపాడుకుందాం.. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**జన్నారం, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని గుడిరేవు సర్పంచ్ కళావతి పేర్కొన్నారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన వస్తువులను ఉపయోగించాలనే ఉద్దేశంతో 'ఇంటింటా ఇస్తరాకు' అనే కార్యక్రమానికి పాఠశాలలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి మోదుగ ఆకులతో విస్తరాకులను తయారు చేశారు. ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా



ప్రకృతి వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బుచ్చయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా సాగేలా చూడటంతో పాటు, విద్యార్థుల్లో పరీక్ష పట్ల ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపారు. పరీక్షకు ముందే కేంద్రానికి చేరుకున్న డీఈవో, పరీక్షకు హాజరైన విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు స్వయంగా తన ఫోనులో విద్యార్థుల ఫోటోలు తీసి, వారిని ఉత్తేజపరిచారు. బాగా చదివి పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. డీఈవో చూపిన ఈ సానుకూల ధోరణి పట్ల పరీక్షార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వేసవి నృత్య శిబిరం ప్రారంభం

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలోని వెన్నెల డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రముఖ వైద్యులు చంద్రిక వ్యాపారవేత్త మురళీధర్ రెడ్డి ప్రారంభించారు. సర్వ కళల సమాహారమే నృత్యాలని,వేసవిలో వెన్నెల డ్యాన్స్ అకాడమీ శిక్షణ నృత్యాలపై ఆసక్తిని చూపి,చక్కగా విద్యార్థులు నేర్చుకోవాలని పలువురు వక్తలు అన్నారు వారు మాట్లాడారు. జానపద నృత్యాలు పల్లె పరువాలను నింపుతాయన్నారు. పల్లవి, రాగం, తాళం, లయ బద్ధంగా నర్తించే నృత్యాలు మనసును ఆనందపరుస్తాయన్నారు. వెన్నెల డ్యాన్స్ అకాడమీ ద్వారా ప్రతి సంవత్సరం వేసవిలో విద్యార్థులకు కొత్త పంథాలో ఎప్పటికప్పుడు వినూత్నమైన సమాజమును చైతన్యపరిచే విధంగా శాస్త్రీయ, జానపద, వివిధ నృత్యాలను విద్యార్థులకు నేర్పించుచున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణంరాజ దేవరకోట చైర్మన్ ఆమేడ శ్రీనివాస్, ఇరువకుల ధనరాజ్ అనిల్ సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణే
# మన సామాజిక బాధ్యత

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు నడుం బిగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న పిలుపునిచ్చారు. నేషనల్ గ్రీన్ కోర్స్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. భూమిని కాపాడటం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలను తమ సామాజిక బాధ్యతగా గుర్తించాలని డీఈవో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం వంటి పద్ధతులను అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, మోహన్ రావు, విద్యాశాఖ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పదేళ్ల తరువాత 'ఆత్మ' నిధులు విడుదల
### రైతులకు శిక్షణ, కిసాన్ మేళా కోసం ఖర్చు




**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** పదేళ్లుగా నిధులు లేక నిలిచిపోయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఏటీఎంఏ) కార్యకలాపాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మళ్లీ జీవం పోశాయి. 2025–26ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లాకు నిధులు విడుదల కావడంతో రైతులకు శిక్షణ కార్యక్ర మాలు ముమ్మరం కానున్నాయి. జిల్లాకు మొత్తం రూ.7.65లక్షల నిధులు మంజూరయ్యాయి, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పంటల సాగు, అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేం దుకు ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)కు ప్రభుత్వం ఊపిరి పోసింది. నిధుల లేమితో పదేళ్లుగా నిస్తేజంగా ఉన్న ఆత్మకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిధులు కేటాయిం చింది. దీంతో తిరిగి రైతు శిక్షణ కార్యక్రమాలు, కిసాన్ మేళాలు, విజ్ఞాన యాత్రలు, క్షేత్ర పర్యట నలు కొనసాగించే అవకాశం ఏర్పడింది. ఆత్మ పథకంలో భాగంగా ఏర్పాటు చేసే గవ ర్నింగ్ బోర్డు మూడు నెలలకోసారి సమావేశమై ప్రగ తి నివేధికలను సమీక్షిస్తుంది. అవసరమైన బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది. బ్లాక్ స్థాయిలో ఆత్మ కింద ఫార్మర్ ఇన్ఫర్మేషన్ అండ్ అడ్వయిజరీ సెంటర్ ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని వ్యవసాయ డివిజన్లలో వ్యవసాయ సహాయ సంచాలకులు కన్వీనర్‌గా ఉంటారు. ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. ఎఫ్ఏసీ(ఫార్మర్ అడ్వయిజరీ కమిటీ)ల్లో 11నుంచి 15మంది హహిళలు, రైతు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. నెలకోసారి సమావేశమై వారి సలహాలు, సూచనలు తీసుకుంటుంది. ఈ సంస్థ ద్వారా బ్లాక్, జిల్లా స్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. రైతులను వ్యవ సాయ విజ్ఞాన యాత్రలకు పంపించి పంట క్షేత్రాల ను పరిశీలింపజేస్తారు. కిసాన్ గోష్టి నిర్వహిస్తారు. వ్యవసాయ పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు తెలుపుతారు. ప్రస్తుతం వ్యవసాయం ఆధునిక పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో విజ్ఞాన యాత్రలు రైతులకు మేలు చేయనున్నాయి. ఏ ప్రాంతంలో వ్యవసాయంలో ఎలాంటి పరికరాలు వాడుతున్నారు, అవి తమ ప్రాంతాల్లో వాడొచ్చా అనే విషయాన్ని రైతులు తెలుసుకుంటారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ను 2005లో కేంద్ర ప్రభుత్వం ప్రారం భించింది. రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల విష యంలో శిక్షణతో పాటు నూతన వ్యవసాయ పద్ధతు లను వివరించడం వంటి కార్యక్రమాలను చేసేం దుకు కేంద్రందద్వారా 40శాతం నిధులు కేటాయిం చేవారు. ఈ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ తరగ తులు నిర్వహించేవారు. వ్యవసాయ విజ్ఞాన యాత్రలతో పాటు క్షేత్రస్థాయిలో పంటల పరిశీ లన, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వ్యవసా య, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, మార్కెటింగ్ శాఖల భాగస్వామ్యంతో రైతులకు శిక్షణ ఇచ్చేవారు. కానీ పదేళ్లుగా ఆత్మకు నిధులు కేటా యించకపోవడంతో ఆత్మ కమిటీలన్నీ నిర్వీర్యమ య్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రైతులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని చెబుతున్నారు.



# ఉమ్మడి జిల్లాలో నిలిచిన రవాణా చక్రం

- ఆగిన ప్రగతి రథ చక్రం..
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6 డిపోల్లో నిలిచిన బస్సులు
- గమ్యస్థానానికి చేరేందుకు ప్రయాణికుల తిప్పలు
- ఇష్టానుసారంగా ప్రైవేటు వాహనదారుల తీరు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని... ఉద్యోగ భద్రత కల్పించేయడంతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె బాట పట్టారు. ఈనెల 22 నుంచి సమ్మె చేపడుతామని ప్రభుత్వానికి గతంలోనే సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వం జేఏసీ నాయకులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో బుధవారం నుంచి కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్సు చక్రలు కదలక డిపోలకే పరిమితమయ్యాయి. అర్ధరాత్రి నుండే కార్మికులు ఎక్కడి క్కడ బస్సులను నిలిపివేసి సమ్మెలో పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 డిపోల పరిధిలో 1,946 మంది రెగ్యులర్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో 641 ప్రభుత్వ, అద్దె బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. సమ్మె కారణంగా ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో రోజుకు దాదాపు కోటి 78 లక్షల వరకు నష్టం జరుగుతోందని ఆర్టీసీ అధికారులు అంచన వేశారు. ఆర్టీసీ సమ్మె కారణంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు, పరీక్ష కేంద్రాలకు వేళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమ్మెను ఆదునుగా చేసుకుని ప్రయివేట్ వాహనదారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. బస్టాండ్ ఎదుటే వాహనాలను నిలిపి ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేర్చేందుకు అధికంగా చార్జీలు వసూళు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వీటిని కట్టడి చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఆర్టీసీ అధికారులు కొంతమంది ప్రయివేట్ డ్రైవర్లతో బస్సులను పలు రూట్లలో నడిపిం చారు. అయితే బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్ లేకపోవడంతో సంస్థకు ఆర్థికంగా నష్టం చేకురనుంది. కాగా ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల ఎదుట కార్మికులు ధర్నా చేశారు. దీంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. తమ సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేదే లేదని జేఏసీ జిల్లా చైర్మన్ ఆశన్న స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వీలినం చేయాలన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను తొలగించి ఉద్యోగ భద్రత, ఫిట్మెంట్. 2025 వేతన సవరణ చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ తన ఎన్నికల మెని ఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల కోసం పొందుపరిచిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పష్టత ఇచ్చే వరకు తమ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ వైస్ చైర్మన్ లింగన్న, కన్వీనర్ ఎస్కే సజీం, పాషా, గంగయ్య, రాజు, సతీష్, సుశ్మీత, కార్మికులు పాల్గొన్నారు. ఆర్టీసీ సంరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ టీజీ ఆర్టీసీ జేఏసీ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించిన మొదటి రోజు సమ్మె విజయవంతమైంది. ఈ సమ్మె లో టీఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ తదితర యూనియన్ల నాయకులు విధులకు వెళ్లకుండా డిపో కార్లేముందు నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లాలో నిర్మల్, భైంసా డిపోలు ఉండగా నిర్మల్‌లో 60 బస్సులు భైంసాలో 45 బస్సులను తిప్పినట్టు అధికారులు తెలిపారు. ప్రయాణికులు లేక ఆర్టీసీ బస్సులు బోసిపోయి కనిపించాయి. ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశం మేరకు నిర్మల్ జిల్లాలో బస్ డిపోలు బస్టాండ్ వద్ద పోలీసు భద్రత పెంచారు. విధులకు వెళ్లి ఉద్యోగులకు ఆటంకకుండా రక్షణ కల్పిస్తున్నారు. బస్ డిపోలో పీకటింగ్ నిర్వహిస్తున్నారు. ఆర్టిసి అధికారులు తాత్కాలిక పద్ధతిపై కండక్టర్ డ్రైవర్లను ఏర్పాటు చేసి ప్రధాన రూట్లో బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. అయితే బస్సులు రోడ్లపై తిరుగుతున్నప్పటికీ అందులో కండక్టర్ లేకపోవడంతో మహిళలతో పాటు పురుషులు కూడా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణం సదుపాయం ఏర్పడగా ఇప్పుడు పురుషులకు కూడా ఉచిత ప్రయాణం అని తెలి యడంతో చాలామంది సరదాగా బస్సులపైకి ఎక్కి ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెతో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బస్సుల రాకపోకలు బుధవారం నిలిచిపోయాయి. కేవలం అద్దె బస్సులు మాత్రమే నడవగా సమ్మె కారణంగా చాలా మార్గాల్లో బస్సు లు డిపోకే పరిమితమయ్యాయి. సమ్మె నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆర్టీసీ డిపో వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టీజీ ఆర్టీసీని పరిరక్షించవలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పందుతుందని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నిర్మల్ డిపో వద్ద సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు విఫలం కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పందుతుందని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిజెపి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# నకిలీ సిగరెట్ల ముఠా గుట్టు రట్టు

- రూ.60,400 విలువైన నకిలీ సరుకు స్వాధీనం
- నిజామాబాద్ నుండి నేరడిగొండకు తరలిస్తుండగా పోలీసుల దాడి
- పరారీలో నిందితుడు : వివరాలు వెల్లడించిన ఇచ్చోడ రూరల్ సీఐ రమేష్

**నేరడిగొండ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** అమాయక ప్రజలకు నకిలీ సిగరెట్లను విక్రయించి వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ముఠాను నేరడిగొండ పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ నుండి నేరడిగొండకు భారీగా నకిలీ సిగరెట్లను తరలిస్తుండగా, పోలీసులు దాడి చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ వివరాలను ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్. రమేష్ మీడియాకు వెల్లడించారు. ఏప్రిల్ 20న మధ్యాహ్నం నిజామాబాద్ నుండి నేరడిగొండ వైపు మోటార్ సైకిల్‌పై కొందరు వ్యక్తులు డూప్లికేట్ 'గోల్డ్ ఫ్లేక్' సిగరెట్లను విక్రయించేందుకు వస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు జాతీయ రహదారి వద్ద తనిఖీలు చేపట్టారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో అనుమానిత వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో నకిలీ సిగరెట్లు బయటపడ్డాయి. సంఘటనా స్థలానికి సంబంధిత కంపెనీ మేనేజర్ మహ్మద్ అబ్దుల్ అలీమ్‌ను పిలిపించి పరీక్షించగా, అవి నకిలీవని నిర్ధారణ అయ్యింది. ఈ కేసులో ప్రధాన నిందితులు మహ్మద్ సమ్దాని, మండుల పవన్ కుమార్, ఇమ్రాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక నిందితుడు 'వాసే' (కిన్వత్) ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు. పోలీసులు నిందితుల వద్ద నుండి సుమారు రూ. 60,400 విలువైన వివిధ బ్రాండ్ల సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఒక మోటార్ సైకిల్, ఒక రియల్మీ మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు. గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం: 200 పౌచ్‌లు (రూ. 20,800), గోల్డ్ ఫ్లేక్ లైట్: 80 పౌచ్‌లు (రూ. 17,760), గోల్డ్ ఫ్లేక్ కింగ్స్: 80 పౌచ్‌లు (రూ. 17,760), మార్ల్‌బోరో అడ్వాన్స్ కంపాక్ట్: 40 పౌచ్‌లు (రూ. 4,080), నకిలీ ఉత్పత్తులను వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని సీఐ హెచ్చరించారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌తో నూతన
# డీసీఓ మర్యాదపూర్వక భేటీ

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** నిర్మల్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్‌గా (డీసీఓ) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను బుధవారం సాయంత్రం ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన డీసీఓకు కలెక్టర్ అభిలాష అభినవ్ అభినం దనలు తెలియజేశారు. తన ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆయనకు సూచించారు.

# బ్యాట్ ఈసీ మెంబర్‌గా సుధాకర్

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బ్యాట్) ఎగ్జిక్యూటివ్ మెంబర్ (ఈసీ)గా స్టార్ మంచిర్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన ఎన్నికల్లో బ్యాట్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఇందులో జిల్లా నుంచి సుధాకర్ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. కమిటీ నాలుగు సంవత్సరాలు కొనసాగనుంది. బ్యాట్ ఈసీ మెంబర్‌గా ఎన్నికైన సుధాకర్‌ని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్ల వాసు, బండ మీనా రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, ట్రెజరర్ సత్య పాల్ రెడ్డి,ఈసీ మెంబర్లు, క్రీడాకారులు అభినందించారు.



# జన్నారంలో అందుబాటులోకి రానున్న 'ఓపెన్ జిమ్'



- పోలీస్ స్టేషన్ సమీపంలో అత్యాధునిక వ్యాయామ పరికరాలు
- ఉచితంగా ఫిట్‌నెస్ అందించడమే లక్ష్యం: సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్
- వ్యాయామంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**జన్నారం, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం):** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో 'ఓపెన్ జిమ్' ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. విద్యుత్ అవసరం లేకుండా, కేవలం శరీర బరువుతో పనిచేసే వ్యాయామ పరికరాలను ఆరుబయట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా ఫిట్‌నెస్ అందించడమే తమ ఉద్దేశమని స్థానిక సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్ అప్పల జలపతి, పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చేవారికి వ్యాయామం చేసేలా ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. తద్వారా ఆరుబయట స్వచ్ఛమైన గాలి, వెలుతురులో వ్యాయామం చేసుకుని మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని వారు సూచించారు. ఓపెన్ జిమ్‌లో అమర్చిన పరికరాలు వివిధ శరీర భాగాల దృఢత్వానికి ఏ విధంగా ఉపయోగపడతాయో పంచాయతీ పాలకవర్గం వివరించింది. నడక, జాగింగ్ లాంటి వ్యాయామం కోసం. కాళ్లు, తుంటి భాగాల బలానికి మంచిది. పూర్తి శరీరానికి కార్డియో వ్యాయామం కోసం. చేతులు, భుజాలు, వీపు బలానికి, నడుము చుట్టూ కొవ్వు కరగడానికి, నడుము ఫ్లెక్సిబిలిటీ కోసం శరీర బ్యాలెన్స్, నడుము వ్యాయామం కోసం. కడుపు కండరాల దృఢత్వానికి ఓపెన్ జిమ్ పరికరాలను వాడేటప్పుడు ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ సుష్మ భూమేష్ సూచించారు వ్యాయామానికి ముందు కచ్చితంగా 5 నిమిషాల వార్మప్ చేయాలి. ప్రతి పరికరం దగ్గర ఉన్న సూచికా బోర్డులను చూసి, వాటిని ఎలా వాడాలో తెలుసుకున్న తర్వాతే ప్రారంభించాలి. మొదటిసారి వాడేవారు అతిగా చేయకుండా 10-15 నిమిషాలకు పరిమితం చేయాలి. మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు, బీపీ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా మేరకు మాత్రమే పరికరాలను వాడాలి. 12 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలో మాత్రమే వీటిని ఉపయోగించాలి. వయసుతో సంబంధం లేకుండా పిల్లల నుండి పెద్దల వరకు అందరూ కలిసి వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలని ఈ సందర్భంగా నిర్వాహకులు ఆకాంక్షించారు.







# పర్యాటక చరిత్రలో సరికొత్త అధ్యాయం

- ఉట్నూర్ నుంచి హైదరాబాద్ బాట పట్టిన 250 మంది ఆదివాసీలు
- బస్సులో వారితో కలిసి ప్రయాణించి అభయమిచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- నగర నాగరికతను, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడనున్న అడవి బిడ్డలు..

## 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం

పర్యాటక రంగం అంటే కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి అడవులకు వెళ్లడమే కాదు.. అడవి బిడ్డలు కూడా ఆధునిక ప్రపంచాన్ని, చారిత్రక వైభవాన్ని చూడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్నంగా ఆలోచించారు. ఈ ఆలోచన నుంచే పుట్టింది 'రివర్స్ టూరిజం'. ఆదివాసీల ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్న 250 మంది గిరిజన బిడ్డలకు స్వాగతం పలికేందుకు రాష్ట్ర రాజధాని సిద్ధమైంది. అడవి నుంచి నగరానికి సాగిన ఈ ప్రయాణం.. సంస్కృతుల కలయికకు, అభివృద్ధికి వారధిగా నిలుస్తోంది.



**ఉట్నూర్ ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

**ఆదివాసీలతో మమేకమైన మంత్రి...**
కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ పర్యటన లక్ష్యాన్ని వివరించారు. "బయటి ప్రపంచంతో అనుసంధానం కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నగరాల్లోని అభివృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి. అప్పుడే ఆదివాసీల జీవన ప్రమాణాల్లో మార్పులు వస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.












**నగర నాగరికతకు – సంస్కృతికి వారధి...**
ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన 250 మంది ఆదివాసీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

















# విద్యార్థుల కలలకు..
# అంతరిక్ష వేదిక

- ఆదిలాబాద్‌లో సరికొత్త అడుగు
- అత్యాధునిక ఖగోళ ప్రయోగశాలలను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా
- కొత్త ఆవిష్కరణలతో ముందుకు వస్తే ప్రభుత్వం పూర్తి మద్దతు
- విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంచే దిశగా చొరవ

















**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని బంగారిగూడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖుశ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధులతో, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, నవార్స్ ఎడ్యుటెక్ సహకారంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక 'ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ అంతరిక్ష ప్రయోగశాల విద్యార్థులలో జిజ్ఞాసను పెంచి, భవిష్యత్తులో వారు అంతరిక్ష శాస్త్రవేత్తలుగా లేదా స్పేస్ స్టార్టప్‌లు ప్రారంభించే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి వచ్చినప్పుడు ఈ ల్యాబ్‌లోని అత్యాధునిక పరికరాలను, ప్రాచీన, ఆధునిక ఖగోళ శాస్త్ర నమూనాలను ఉపయోగించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నేర్చుకునే విధానంలో మార్పు రావాలని, కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా 'యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్' ద్వారా అంశాలు మెదడులో బలంగా ముద్రించబడతాయని, ఇది జాతీయ విద్యా విధానంలో ఒక ముఖ్య భాగమని వివరించారు. గతంలో బిర్లా ప్లానిటోరియం వంటి చోట్ల మాత్రమే ఇలాంటి సౌకర్యాలు ఉండేవని, ఇప్పుడు పాఠశాల స్థాయిలోనే నవరస్ ఎడ్యుటెక్ వంటి సంస్థల సహకారంతో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుబాటులోకి రావడం గొప్ప పరిణామమని కొనియాడారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు నవోదయ విద్యాలయంలో 'అటల్ టింకరింగ్ ల్యాబ్' ద్వారా శిక్షణ పొంది, వికలాంగుల కోసం ఒక ప్రత్యేక పరికరాన్ని ఆవిష్కరించిన యువకుడి ఉదాహరణను ప్రస్తావిస్తూ, విద్యార్థులు ఇన్నోవేటివ్ ఐడియాలతో ముందుకు వస్తే, తెలంగాణ ఇన్నోవేషన్ కౌన్సిల్, 'వీ హబ్' వంటి వేదికల ద్వారా ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణ కేజీబీవీలో ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను, గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రాంగణాన్ని అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఖుశ్రా ఇండియా ప్రై.లి. ప్రతినిధి డాక్టర్ మృణాల్ జైవంత్, టిడిఎఫ్ ప్రతినిధులు రాజేశ్వర్ రెడ్డి, వినిల్ రెడ్డి, నవార్స్ ఎడ్యుటెక్ ప్రతినిధులు శశాంక కూన, అరుణ్, తహసీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ప్రత్యేక అధికారులు కవిత, దీప్తి, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



